ABN ఆంధ్రజ్యోతి

# నగరీకరణ సవాళ్లపై వినూత్న ఆలోచనలు చేయాలి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరీకరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న ఆలోచనలు చేయాలని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆర్కిటెక్ట్‌లకు సూచించారు. శరవేగంగా పెరుగుతున్న నగరీకరణ ప్రక్రియను సమస్యగా కాకుండా దానిని దేశాభివృద్ధికి అవకాశంగా చూడాలన్నారు. నగరంలో ఆదివారం అఖిల భారత 'ఆర్కిటెక్చర్ రీ కనెక్ట్' సమ్మిట్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైల్ గొప్ప ప్రజా రవాణా వ్యవస్థగా, అత్యంత ఆదరణ పొందేందుకు కొత్త ఆవిష్కరణలే కారణమన్నారు. నగరాల్లో ట్రాఫిక్ రద్దీ సమస్యకు మంచి ప్రజా రవాణా వ్యవస్థ సరైన పరిష్కారమన్నారు. రవాణా ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక ఆలోచనలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.



15/09/2025 | HYDERABAD MAIN I(Hyderabad Main_I) | Page : 5
Source : https://epaper.andhrajyothy.com